క్లుప్తంగా

విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటు



చిట్యాల : మండలంలోని నవాబుపేటలో సింగల్ ఫేస్ 25 కేవీ రెండు ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేసి ప్రారంభించినట్లు ట్రాన్స్ కో ఏఈ చంద్రశేఖర్ సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో అధిక లోడు సమస్య కారణంగా సింగల్ ఫేస్ ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ సిబ్బంది చంద్రమౌళి, సురేందర్, గ్రామస్తులు కసిరెడ్డి రత్నాకర్‌రెడ్డి, రాఘవరెడ్డి, చెక్క నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

వైద్య ఖర్చులకు ఆర్థికసాయం



వాజేడు : మండల పరిధిలోని నాగారం గ్రామానికి చెందిన యాలం హనుమంత రావు ప్రమాదంలో గాయపడి ప్రాణాపాయ స్థితిలో ఉన్నాడు. వైద్య చికిత్స అందించేందుకు ఇప్పటికే రూ.10లక్షల వరకు కుటుంబ సభ్యులు అప్పులు చేసి చికిత్స చేయించారు. వైద్యం కోసం ఇంకా రూ.8 లక్షల వరకు ఖర్చు అవుతుందని వైద్యులు చెప్పడంతో ఆపన్న హస్తం కోసం కుటుంబ సభ్యులు ఎదురు చూస్తున్నారు. విషయం తెలుసుకున్న నాగారం గ్రామస్తులు రూ.55వేలు వసూలు చేసు హనుమంత రావు భార్యకు అందించారు. ప్రస్తుతం హనుమంత రావు వరంగల్‌లోని ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడని మనసున్న దాతలు తమ తండ్రిని బతికించడానికి ఆర్థిక సాయం చేయాలని కూతురుతో పాటు కుటుంబ సభ్యులు వేడుకుంటున్నారు.

'మా భూమి' రథయాత్రకు తరలిన నాయకులు



టేకుమట్ల : ధర్మ సమాజ్ పార్టీ వ్యవస్థాపకుడు డాక్టర్ విశారదన్ మహారాజ్ ఆధ్వర్యంలో ఆదిలాబాద్‌లో ఎస్సీ, ఎస్టీ, బీసీల రాజ్య స్థాపనకై చేపట్టిన లక్ష కిలో మీటర్ల 'మా భూమి' రథ యాత్రకు మండలంలోని పలు గ్రామాల నుంచి ధర్మ సమాజ్ పార్టీ నాయకులు సోమవారం తరలి వెళ్లారు. దాసారపు భాస్కర్, ఆకినపల్లి శ్యామ్, దాసారపు కళాధర్, వర్ధన్, సురేందర్, శ్రీకాంత్, తదితరులు ఉన్నారు.

విజయవంతం చేయాలి



కాళేశ్వరం : బీఆర్‌ఎస్ పార్టీ మంథని నియోజకవర్గం ఇన్‌చార్జ్ పుట్ట మధుకర్ ఆదేశాలతో ఈనెల 27న వరంగల్ జరిగే బీఆర్‌ఎస్ రజతోత్సవ సభ కోసం వాల్‌రైటింగ్స్ ప్రకటనలు ముమ్మరం చేస్తున్నట్లు మాజీ సర్పంచ్ శ్రీపతి బాపు తెలిపారు. సోమవారం ఆయన మహదేవపూర్ మండల కేంద్రంలో వాల్ రైటింగ్స్ వేయించి, ప్రతీ ఒక్కరు సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. పార్టీ నాయకులు రెవెల్లి రాజశేఖర్, మల్లేష్, పోత మొగిలి, జాగృతి మహేష్ ఉన్నారు.

కాంగ్రెస్, బీజేపీ నాయకుల వాగ్వాదం

కాటారం : మండల కేంద్రంలోని ప్రధాన కూడలిలో సోమవారం నిర్వహించిన అంబేడ్కర్ జయంతి వేడుకల్లో కాంగ్రెస్, బీజేపీ నాయకుల మధ్య స్వల్ప వాగ్వివాదం చోటు చేసుకుంది. ఇరు పార్టీల నాయకులు పరస్పర విమర్శలు చేసుకున్నారు. వివాదం ముదిరేలా ఉండటంతో పోలీసులు ఇరు పార్టీల నాయకులను సముదాయించారు.

గ్రాడ్యుయేషన్ డే



కాటారం: మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో ఆదివారం రాత్రి వార్షికోత్సవ, గ్రాడ్యుయేషన్ డే వేడుకలు అలరించాయి. యూకేజీ విద్యార్థులు ప్రీ స్కూల్ విద్యను పూర్తి చేసుకున్న సందర్భంగా ఏర్పాటు చేసిన వేడుకలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఆదర్శ విద్యాసంస్థల అధినేత జనగామ కరుణాకర్‌రావు, కరస్పాండెంట్ జనగామ కార్తీక్‌రావు, ప్రిన్సిపాల్ కృషిత, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

భగీరథ.. తీరని వ్యథ

- నీళ్లు రాక రెండేళ్లు..బోరు నీరే దిక్కు
- ఇబ్బంది పడుతున్న ఎస్సీకాలనీ వాసులు
- పట్టించుకోని అధికారులు, పాలకులు

చిట్యాల: రెండేళ్ల క్రితం భారీ వర్షాలతో మిషన్ భగీరథ నీటి పైపు వరద ఉధృతికి కొట్టుకుపోయింది.. అప్పటినుంచి మండలంలోని బావుసింగ్‌పల్లి గ్రామ శివారులోని ఎస్సీ కాలనీ ప్రజలు భగీరథ నీరు రాక అష్టకష్టాలు పడుతున్నారు. రెండేళ్లు గడిచిన సంబంధిత శాఖ అధికారులు పట్టించుకున్న పాపాన లేదు. అధికారులకు విన్నవించిన ఫలితం లేకుండా పోయింది. గతంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం ప్రతి ఇంటికి మిషన్ భగీరథ నీరు అందించేందుకు పైపులైన్ వేసింది. దీంతో గ్రామస్తులు భగీరథ నీరు వచ్చేసిందనే సంబురంలో పడ్డారు. కానీ బావుసింగ్‌పల్లి గ్రామ శివారులోని తోళ్లమడుగు చెరువు రెండేళ్ల క్రితం వరద ఉధృతికి భగీరథ పైపులైన్ పూర్తిగా కొట్టుకపోయింది. అప్పటి నుంచి మిషన్ భగీరథ తాగునీరు రావడం లేదు. ఎండాకాలం కారణంగా గ్రామ శివారులోని చుట్టు పక్కల పొలాల నుంచి తాగునీరు తెచ్చుకుంటున్నట్లు కాలనీ వాసులు తెలిపారు. అలాగే 20 ఏళ్ల క్రితం గ్రామ శివారులో నీటి ఇబ్బంది రాకుండా పంచాయతీ ఆధ్వర్యంలో బోరుబావి వేయించారు. ఇప్పటికీ ఆ బోరునీరు తాగేందుకు, ఇతరత్రా అవసరాలకు వాడుకుంటున్నారు. ఇప్పుడు ఎండకాలం కారణంగా ఉన్న ఒక్క బోరు నీరు ఎత్తివేసే ప్రమాదం ఉందని కాలనీ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రెండేళ్లయినా కనీసం ఏ అధికారి ఇటు వైపు వచ్చిన దాఖలాలు



కాలనీలో అపరిశుభ్రంగా ఉన్న చేతిపంపు

లేవని విమర్శించారు. ఇంత చిన్న చూపా అంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు స్పందించి మిషన్ భగీరథ నీరు వచ్చేలా చూడాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

అపరిశుభ్రంగా కాలనీ..

బావుసింగ్‌పల్లి గ్రామ శివారులో ఉన్న ఎస్సీ కాలనీలో పారిశుధ్యం అస్తవ్యస్తంగా తయారైంది. అపరిశుభ్రంగా ఎక్కడి చెత్త అక్కడే ఉంది. అలాగే మురికి కాల్వలో నీరు నిలవడం వల్ల రోగాలు బారిన పడే అవకాశం ఉంది. కాలనీ శివారులో చేతిపంపు ఉంది. అత్యవసరాల మేరకు ఆ బోరింగ్ నుంచి నీరు పట్టుకుని వస్తారు. ఈ చేతిపంపు చుట్టూ నీరు నిలిచి గడ్డితో అధ్వానంగా ఉంది. రాత్రి వేళల్లో చేతిపంపు వద్దకు వెళ్తే ఏమైనా విషపురుగులు ఉండే అవకాశం ఉందంటున్నారు. రాను అనుకోకుండా ప్రమాదం జరిగితే బాధ్యులు ఎవరని గ్రామస్తులు భయపడుతున్నారు.



నిరుపయోగంగా ఉన్న వాటర్ ట్యాంక్

భగీరథ నీరు రాక ఇబ్బంది..



"రెండేళ్ల నుంచి మిషన్ భగీరథ నీరు రాకపోవడంతో తాము అనేక ఇబ్బందులు పడుతున్నాం. మాకు బోరు మాత్రమే దిక్కుగా నిలిచింది. అ బోరు నీరే తాగుతున్నాం. అధికారులకు తెలిపిన ఎవరూ పట్టించుకోవడం లేదు. మాకు మిషన్ భగీరథ నీరు అందించాలి.

– గోవిందుల అన్నపూర్ణ, ఎస్సీ కాలనీ, బావుసింగ్‌పల్లి

రజతోత్సవ సభ పోస్టర్ల ఆవిష్కరణ



పోస్టర్లు ఆవిష్కరిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

చిట్యాల : బీఆర్‌ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఈనెల 27 తలపెట్టిన చలో వరంగల్ రజతోత్సవ బహిరంగ సభ వాల్ పోస్టర్‌ను ఆ పార్టీ మండల అధ్యక్షుడు అల్లం రవీందర్, మాజీ జెడ్పీటీసీ గొర్రె సాగర్ సోమవారం మండల కేంద్రంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీఆర్‌ఎస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన భారీ బహిరంగ సభకు మండలంలోని అన్ని గ్రామాల నుంచి అధిక సంఖ్యలో ప్రజలు తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షుడు కొత్తూరి రాజిరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ కుంభం క్రాంతి కుమార్ రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పిట్ట సురేష్, మండల ప్రధాన కార్యదర్శులు మడికొండ రవీందర్‌రావు, ఏరుకొండ రాజేందర్ గౌడ్, నాయకులు బైరం భద్రయ్య, పాండ్రాల వీరస్వామి, దామెర రాజు, వేనవంక శ్రీదేవి, చిదిరాల సరోజన, మేడిపల్లి శ్రీనివాస్, లింగారెడ్డి, కట్కూరి రాజేందర్, కుమార్, ప్రవీణ్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

రైతులకు అందుబాటులో 'భూభారతి'



ప్రసంగం వీక్షిస్తున్న అధికారులు, రైతులు

రేగొండ : రాష్ట్రంలోని వ్యవసాయ భూములకు సంబంధించిన సమస్యల పరిష్కారం, భూ లావాదేవీలకు సంబంధించిన సమాచారం రైతులకు, ప్రజలకు సులభంగా అందుబాటులో ఉంచడమే లక్ష్యంగా తీసుకొస్తున్న భూభారతి పోర్టల్‌ను సీఎం రేవంత్‌రెడ్డి సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని రేగొండ, చిన్నకోడెపాక రైతువేదికలలో అధికారులు, రైతులు వీక్షించారు. జిల్లా వ్యవసాయ అధికారి వీరునాయక్, ఏడీఏ రమేష్, మండల వ్యవసాయ అధికారులు పెద్ది వాసుదేవారెడ్డి, సారయ్య, భూపాలపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ కిష్టయ్య, వ్యవసాయ విస్తరణ అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

చిట్యాల : బీఆర్‌ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఈనెల 27 తలపెట్టిన చలో వరంగల్ రజతోత్సవ బహిరంగ సభ వాల్ పోస్టర్‌ను ఆ పార్టీ మండల అధ్యక్షుడు అల్లం రవీందర్, మాజీ జెడ్పీటీసీ గొర్రె సాగర్ సోమవారం మండల కేంద్రంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూభారీ బహిరంగ సభకు మండలంలోని అన్ని గ్రామాల నుంచి అధిక సంఖ్యలో ప్రజలు తరలిరావాలని కోరారు.

గర్భిణులకు అవగాహన

కాళేశ్వరం : మహదేవపూర్ మండలం పలుగుల అంగన్‌వాడీ–1లో పోషణ్ పక్వాడ్ కార్యక్రమాన్ని అంగన్‌వాడీ టీచర్ మచ్చ శైలజ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. గర్భిణులు, తల్లులకు ఆహార నియమాలపై అవగాహన కల్పించారు.

పంట నష్టపరిహారం చెల్లించాలి

- సీపీఐ మండల కార్యదర్శి రమేశ్



వరి పైరును పరిశీలిస్తున్న సీపీఎం నాయకులు

ఏటూరునాగారం : వడగండ్ల వర్షంతో నేలవాలిన వరి పంట రైతులకు ప్రభుత్వం సర్వే చేయించి నష్ట పరిహారం చెల్లించాలని సీపీఎం మండల కార్యదర్శి చిటమట రమేశ్ తెలిపారు. సోమవారం మండల కేంద్రంలో సీపీఎం ఆధ్వర్యంలో వరిపైరును వారు సందర్శించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ చేతికొచ్చిన పంట నేల వాలిందని వడగండ్ల వర్షానికి ధాన్యం రాలిపోయిందని తెలిపారు. వరి పొలాలు పూర్తిగా నీళ్లల్లో మునిగిపోయాయని, రైతులు తీవ్రంగా నష్టపోయారని రమేష్ వివరించారు. నష్టపోయిన రైతులకు పరిహారం అందించి ఆదుకోవాలని రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కమిటీ సభ్యులు బాలోజు రమేష్, నాయిని కృష్ణ, యాకూబ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక పూజలు

ఏటూరునాగారం : మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన అయ్యప్పస్వామి ఆలయంలో ప్రతిష్ఠాపన పూజలు సోమవారం నుంచి ప్రారంభమయ్యాయి. ఉదయం శాంతిమంత్ర పఠనం, గోపూజ, మహాగణపతి పూజ, పుణ్యాహవాచనం పూజలు నిర్వహించారు. జలాధివాసము, మహిళలచే సామూహిక కుంకుమార్చన తీర్థప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టినట్లు వేదపండితులు భద్రకాళి పూజారి రామకృష్ణ తెలిపారు.

దళారులను నమ్మి రైతులు మోసపోవద్దు

ఆత్మకూరు : రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యాన్ని దళారులకు విక్రయించి మోసపోవద్దని ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి అన్నారు. ఆత్మకూరు మండల కేంద్రంలో సరస్వతి గ్రామైక్య సంఘం అధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంలోనే రైతులు ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధర పొందాలని అన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. ఆత్మకూరులో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అమలాపురం రమేష్, ఏఎంసీ చైర్ పర్సన్ బీరం సునంద, పూజారి స్రవంతి, మాజీ సొసైటీ చైర్మన్ ఏరుకొండ రవీందర్‌గౌడ్, మాజీ సర్పంచ్ పర్వతగిరి రాజు, కాంగ్రెస్ నాయకులు బీరం సుధాకర్‌రెడ్డి, బోరిగం స్వామి ఉన్నారు.

మహనీయుడు బీఆర్ అంబేడ్కర్



చిట్యాల: కేక్ కట్ చేస్తున్న ఎస్సై శ్రావణ్‌కుమార్



చిట్యాల: గిద్దెముత్తారంలో..



మల్హర్: తాడిచర్లలో ..

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి వేడుకలను జిల్లా వ్యాప్తంగా సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేడ్కర్ చిత్రపటాలు, విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ప్రతీ ఒక్కరు అంబేడ్కర్ అడుగుజాడల్లో పయనించాలన్నారు. ఆయన ఆశయాల సాధనకోసం అన్ని వర్గాల ప్రజలు కృషి చేయాలని తెలిపారు. అంబేడ్కర్ చూపిన మార్గంలో ముందుకు సాగాలన్నారు. ఆయా కార్యక్రమాల్లో కాంగ్రెస్, బీఆర్‌ఎస్, బీజేపీ, సీపీఐ, ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ, దళిత సంఘాలు, నేతకాని, గిరిజన సంఘం నాయకులు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

– సాక్షి నెట్‌వర్క్



టేకుమట్ల: ఎంపేడులో అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న నాయకులు



మల్హర్: వల్లెకుంట అంబేడ్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో..



భూపాలపల్లి అర్బన్: సమావేశంలో మాట్లాడుతున్న జూనియన్ సివిల్ జడ్జి



భూపాలపల్లి అర్బన్: పూలు వేస్తున్న సింగరేణి అధికారులు, కార్మిక సంఘాల నాయకులు



భూపాలపల్లి అర్బన్: భగత్‌సింగ్‌కాలనీలో..



భూపాలపల్లి అర్బన్: అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేస్తున్న అదనపు ఎస్పీ



కాళేశ్వరం: అన్నారంలో..



భూపాలపల్లి అర్బన్: తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో..



చిట్యాల: మండల కేంద్రంలో..



టేకుమట్ల మండల కేంద్రంలో..



రేగొండలో..



టేకుమట్ల: బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో..



టేకుమట్ల: వెలిశాలలో



కాళేశ్వరం: మహదేవపూర్‌లో..



కాళేశ్వరం: మహదేవపూర్‌లో ఎమ్మార్పీఎస్ నాయకులు

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

టేకుమట్ల : మండలంలోని కుందనపల్లి ఉన్నత పాఠశాలలో 2007–08 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు సోమవారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులను శాలువాలతో ఘనంగా సన్మానించి, అప్పటి అనుభవాలు, జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ప్రస్తుతం అనుభవిస్తున్న జీవితాన్ని ఒకరినొకరు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో పూ ర్వ ఉపాధ్యాయులు సుదాభాగ్యశ్రీ, రవి, లక్ష్మయ్య, కె.రవి, కుడికాల శ్రీనివాస్, గంపల స్వామి, రాకేష్, చంద్రకళ, విద్యార్థులు మహేందర్, కిరణ్‌కుమార్, రాజేందర్, ఎల్లస్వామి, రాజు, శంకర్, రాజు, కుమార్, సతీష్, చారీ, నరేష్, మానస, మౌ నిక, స్వర్ణలత, సౌజన్య, నిరోష, మమత, రజి త, సరస్వతి, రాధిక, మానస, పద్మ, రేణుక పాల్గొన్నారు.

డ్రెయినేజీలో బండలు.. దుర్గంధం!



డ్రెయినేజీలో వేసిన బండరాళ్లు

కాళేశ్వరం : మహదేవపూర్ మండలం కాళేశ్వరం ప్రధాన రోడ్డులోని శ్రీకాళేశ్వర ముక్తీశ్వరస్వామి ఆలయానికి వెళ్లేందుకు మరో కొత్త రోడ్డు మార్గం నిర్మిస్తున్నారు.దీంతో సంబంధిత కాంట్రాక్టర్లు ఇష్టారాజ్యాంగా డ్రెయినేజీలో బండరాళ్ల వేసి ట్రాక్టర్లు, ఇతర యంత్రాలను తరలిస్తున్నారు. కాగా, డ్రెయినేజీలో నీరు నిలిచి తీవ్ర దుర్గంధం వెదజల్లుతోంది. ముక్కు పుటాలు పగిలిపోతున్నాయని స్థానికులు మొరపెట్టుకున్న అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపిస్తున్నారు. కాంట్రాక్టర్ సిమెంట్ బిళ్లలు, పైపులు వేసి పని చేసుకోవచ్చు. కానీ అలా కాకుండా డ్రెయినేజీ నిండ బండలు, మట్టి నింపివేయడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. పంచాయతీ అధికారులు మాత్రం అటువైపు చూడడం లేదని పలువురు గ్రామస్తులు పేర్కొన్నారు.